

ఉన్నవ వెంకట
హరిగోపాల్

"నేటి కాలేజీ ఎలక్షన్లే రేపటి క్యాబినేట్ ఎలక్షన్లు!" అనేది నేటి బాలలూ, యువకులే రేపటి పౌరులూ నాయకులూ అనే దానికి కంటిన్యూషన్ సేయింగ్ అనడానికి సందేహం కనపించదు మా కాలేజీ 'ఎలక్షన్' హడావిడి చూస్తే!

విఠలాచార్య టూ ఇయాన్ ఫ్లెమింగ్ సినిమాలు ఏకరువుపెట్టే నాలాటివాళ్ళు కూడా ఎటూ 'మూవ్' అవకుండా ప్రొద్దున్నుంచీ రాత్రిదాకా కాలేజీలోనే గడిపేస్తున్నారంటే మరి మా ఎలక్షన్' హడావిడి ఇంతా అంతానా?

రియల్లీ ఎ వెరీ వండరఫుల్ టైమ్ పాస్!

అసలు ఇంత ఎత్తున, ఐ మీన్, ఇంత భారీగా, ఎలక్షన్లు జరగడానికి కారణం ఏవిటో తెలుసా!

అప్పే ఏమీ లేదు! గత నాలుగైదారేడు సంవత్సరాల్నుంచీ, అంటే మా ప్రస్తుత ప్రిన్సిపాల్‌గారి హయాంలో ఇప్పటిదాకా 'కాలేజీ స్టూడెంట్స్ యూనియన్' అనేదే లేకుండా చేశారు స్పెషల్లీ, ఈ సంవత్సరంలో మార్పేందుకు జరిగిందంటే చెప్పలేం గాని, (అఫ్‌కోర్స్ చెప్పినా బాగుండదనుకోండి!) జరిగింది!

ఒకానొక శుభసమయంలో చిన్న మీటింగ్‌లాటిది పెట్టి (ప్రత్యేకించి మీటింగు కాదు!) సదరు ప్రిన్సిపాల్‌గారి హయంలోనే 'కాలేజీ-డే' జరిగిన క్రితం సంవత్సరం నలుగురూ పోగైన సమయంలో) స్టూడెంట్స్‌కి నెక్స్టియర్ నుంచీ 'యూనియన్' ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని ప్రిన్సిపాల్‌గారు ఎనౌన్స్ చెయ్యడంతో ('వందే మాతరం' అయి, అయిందనగానే స్టూడెంట్సు ఒక్కుమ్మడిగా లేచి, "మాకు యూనియన్ కావాలి" "మాకు యూనియన్ కావాలి" అంటూ కుర్చీలతో, బెంచీలతో, ఇటుకతో, రాళ్ళతో ప్రదర్శన ఇచ్చినతర్వాత, పోలీసుల లాఠీచార్జి జరిగిన తర్వాత, వేదిక సగం తగలబడిన తర్వాత, 'చీఫ్ గెస్ట్'ని 'ఘెరావ్' చేసిన తర్వాత, గత్యంతరంలేక ప్రిన్సిపాల్ గారు సారీ, సరే' మీకు తప్పకుండా యూనియన్ ఏర్పాటు చేస్తాను! నిజమే! మీకు యూనియన్ కావల్సిందే... ! తప్పకుండా నూ !) అని ఏ ముహూర్తంలో అన్నారోగాని సరిగ్గా ఆవేళ నాంది మా ఈ ఎన్నికలకి సంతోషం పట్టలేక 'వంకాయలతో' పూలబాణా చేశారు మావాళ్లు! అవంటే మా ప్రిన్సిపాల్‌గారికి ప్రాణమని.

నిజానికి వారు ఆ నామధేయంతోనే గత పాతిక సంవత్సరాల్నుంచీ పేరు గాంచారని పెద్దల ఉవాచ!

"వంకాయ్‌కీ జై!" "ప్రిన్సిపాల్ వంకాయ్‌గారికీ జై" ఇవీ నినాదాలు అంటే ఈ సంఘటన క్రిందటి ఎకడమిక్ ఇయర్ ముందు జరగడంవల్ల, ఈ వారింలోజరగబోతున్న ఈ ఎలక్షన్లకీ ఒక్కొక్కళ్ళకీ ఆరేసి నెలలు టైము దొరికింది!

కాలేజీ ప్రెసిడెంట్‌గా, సెక్రటరీగా, జాయింట్ సెక్రటరీగా, డ్రెమెటిక్ ప్రెసిడెంట్‌గా, సెక్రటరీగా, గేమ్స్ సెక్రటరీగా జాయింట్‌గా....వగైరా వగైరా పని, పదిహేను పోర్టుఫోలియోలకి నిలబడ్డ నూట పదకొండు మందికి ఆర్నెల్లు టైమ్ భలే 'ఎడ్వాంటేజియస్' అయింది? అందుకే ఓడిపోతామన్న బెంగ ఎవడికీ లేదు!

వాల్‌పోస్టర్లు అంటించడం, గోడల మీద సున్నాలతో వ్రాయడం, బల్లలమీదా కుర్చీలమీదా చెక్కడం, పెద్దపెద్ద అట్టల మీద వ్రాసి చెట్లకీ-చేమలకీ, కిటికీలకీ, ద్వారబంధ్రాలకీ వ్రేలాడదీయటం, కాలేజీ గేటునుంచి లోపల బిల్డింగ్ దాకా దార్లో రోడ్డంతా వ్రాయడం....ఈ బాపతు మామూలు, ఐ మీన్, ప్రతీ కాలేజీలో ఉండే ఎలక్షన్ల హడావిడికాదు చెప్పుకోదగ్గది!

"పేంప్లెట్లు! కరపత్రాలు!" ఇవి! ఎక్కడా కనీ వినీ ఎరుగని బాపతు!

"ఉత్తరహిందూదేశంలో 'రాఖీ' పౌర్ణమికి అన్నదమ్ముల చేతులకి 'రాఖీ' కట్టడం ఆడపిల్లలకు సరదా, పండగ! మీకు బ్రదర్‌లాంటి వాడ్నేనమ్మా నేను! మీరు 'రాఖీ'యే కట్టారనుకుంటాను! మీ ఓటు నాకు దయ చెయ్యరూ! అమ్మా! మీ గురించి నేను ప్రాణాలివ్వడానికి కూడా సిద్ధం! మీకు టెలిఫోనూ, రేడియోవగైరాల సౌకర్యాలతో 'సపరేట్ లేడీస్ వెయిటింగు రూమ్' లేదని నాకు తెలుసమ్మా! సరదాగా కాలక్షేపం చెయ్యడానికి, వేయించిన సెనగపప్పు, జీడిపప్పు వగైరా కేంటీనులలో లేవని కూడా తెలుసమ్మా! నిజం! ఇవన్నీ మీకు నెలరోజుల్లో వచ్చే పూచీ నాది. మనకు హక్కు ఉన్నప్పుడు తప్పకుండా సాధించాల్సిందే!....మరందుకే మీ ఓటు....! చిరంజీవిగాడిస్వరం మొదట్లో ఆవేశపూరితంగా, ఆశాపూరితంగా....చివర చివరికి బొంగురుగా....

"అసలు డ్రమెటిక్ అసోసియేషన్ అంటే ఏమిటి? వ్వాట్....వాటీస్ ది మీనింగు?"

మొహానికి రంగులు పూసుకుని గెంతడమా?

"కాదు!"

"కాళ్ళకి గజ్జెలు కట్టి గంతులెయ్యడమా?"

"కానేకాదు"

"మరి!"

పాత్రలు సృష్టించడం. ప్రాణం పోయడం, జీవితం నడిపించడం! అదీ నాటకం! నాటకరంగం అంటే........సమాజం మారాలి. మన సత్వాలు మారాలి! మనుషులు మారాలి!

ఎలా....?

మార్చాలి!

ఆ మార్పులకే పాత్రలు సృష్టించాలి! నడిపించాలి! అదీ అంటూ మొదలుపెట్టి 'సుడిగుండాల్లో', 'మరో ప్రపంచం'లో నాగేశ్వరరావు డైలాగులు ఒక్కటి కూడ

మిస్ కొట్టకుండా యాక్షనుతోసహా అప్ప చెప్పటం డ్రమెటిక్ ప్రెసిడెంట్‌గా గెలవాలని సుబ్బారావు తహ, తహ.

"ఏషియన్ గేమ్స్‌లో భారతదేశానికన్ని తక్కువ ప్రైజు లొస్తున్నాయేమో ఆలోచించారా? ఎంతసేపూ మనం 'వెనకపడ్డాం' 'వెనకపడ్డాం' అంటూ సాగతీసుకోడం తప్ప కర్తవ్యం మర్చిపోయాం! ఇంటర్ కాలేజెస్‌లో, ఇంటర్ యూనివర్సిటీస్‌లో, ఇంటర్ కాంటినెంటల్స్‌లో, ఇంటర్ నేషనల్‌లో మనది పై చెయ్యి అవుతుంది. అందుకు నా శాయశక్తులా కృషి చేస్తాను

"టెన్నిస్ - రామనాధన్ కృష్ణన్, క్రికెట్ పటౌడీ నవాబు, హాకీ జయచంద్ర సింగు, ఫుట్‌బాల్ బాబూరావ్, కబాడీ అవధాని, బ్యాట్‌మెంటన్ భావనారాయణా, భానూ, వీళ్ళంతా ఎవరనుకున్నారు? నా ఫ్రెండ్స్! క్లోజ్ ఫ్రండ్స్ !

నిజం, మీరొక్క వోటువేసి చూడండి! మీకే తెలుస్తుంది, నా సంగతి!

"ఎవ్రిబడీ బికమ్స్ ఎ స్పోర్ట్స్‌మేన్ అండ్ గెట్స్ ప్రైజస్!" గేమ్స్ సెక్రటరీగా నామినేట్ చేసుకున్న 'టీమ్స్'గా పేరు మార్చుకున్న 'జేమ్స్' హడావిడిది."

వాళ్లే రాశారో, యెవరిచేత వ్రాయించారోగాని -

"భానుమూర్తికే ఓటు సిరిసిరి మువ్వ
మన భానుమూర్తికే ఓటు సిరిసిరి మువ్వ



అంటూ ఓ పార్టీ సినిమా పాటల పుస్తకం సైజులో చినచిన్న పుస్తకాలు ప్రింటు చేయించి పంచిపెడితే....

చదివేసిన పేంప్లెట్లు 'రాకెట్స్'గా తయారుచేసి విసరాల్సిన శ్రమ లేకుండా 'రాకెట్స్' తయారుచేయించి, ఎలాస్టిక్ థ్రెడ్‌తో సహా సప్లయి చేశాడు మరొకడు.


ఇవన్నీ మచ్చుతునకలు మాత్రమే!

ఇక ఎక్సరసైజు పుస్తకాలు, పెన్సిళ్లు, చాక్లెట్లు, టైమ్‌టేబిల్స్ చెప్పనక్కరలేదు.

.... .

కాలేజీస్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంటుగా పదిమంది, సెక్రటరీస్‌గా పన్నెండు మంది, జాయింట్ సెక్రటరీలుగా పదహారు మంది ..ఇలా ఉన్న పది పోర్టుఫోలియోస్‌లకు సగటున పదిమంది నిలబడ్డంతో 'బేలట్ పేపర్' మూడు పేజీలు దాటే పరిస్థితి ఏర్పడింది! మోహోఎర్, ప్రసాదరావులు నలుగురు, సుబ్బారావులు ఐదుగురు, సత్యనారాయణమూర్తులు ముగ్గురూ విజయ్‌కుమార్లు నలుగురూ, ఇలా మోస్టు కన్ఫ్యూజింగా తేలారు కంపేటర్సు! ఇది చూసేసరికి అసలు ప్రిన్సిపాల్‌గారే కన్‌ఫ్యూజ్ అయిపోయినట్లున్నారు! అందుకే అనుకుంటా ఎన్నికల్లో ఓ క్రొత్త విధానం ఏర్పాటు!

"అబ్బాయిలూ! ఇదేం క్రొత్తకాదు! యూనివర్సిటీల్లో, క్యాబినేట్లలో ఇదే ఆచారం! అది ఇక్కడ కూడా అనుసరిస్తేనే గాని ఈ ఎన్నికలు జరపడానికి వీలుకాదనే




విశ్వాసంతో ఈ మార్పు చెయ్యాల్సి వచ్చింది" అంటూ పానెల్' ఎలక్షన్లకి ఉపోద్ఘాతం ఇచ్చారు ప్రిన్సిపాల్‌గారు!

దాని ప్రకారం!

ఉన్న నూటపదిమందీ పది గ్రూపులుగా విడిపోతారు! ఒక్కొక్క గ్రూపులో ఉన్న పదిమందికీ ఒకడు నాయకుడన్నమాట! వాడే ప్రెసిడెంటన్నమాట (గెలిస్తే!) అంటే ఇప్పుడు బాలెట్ పేపరు మీద పది పేరులే ఉంటాయి. అఫ్‌కోర్సు వాళ్ళవాళ్ళ పార్టనర్స్ పేర్లు ప్రక్కన వ్రాసిఉంటా మనుకోండి ఎవరో ఒకడిని ప్రెసిడెంటు సెలక్టు చేస్తే వాడి పేనల్ అంతా మిగతా పోర్టుఫోలియోలకి ఆటోమెటిగ్గా ఎలక్టైపోతారు! ఇదీ యూనివర్సిటీ టైప్ ఆఫ్ ఎలక్షన్సంటే. (ఐ మీన్ మీకిది తెలియదనికాదు, అక్షరం, అక్షరం విడదీసి మా ప్రిన్సిపాల్‌గారు చెప్పింది మళ్ళీ మీకు మనవి చేస్తున్నాను, అంతే !)

..... ...

పోటికి నిల్చున్న పదిమందిలో ముగ్గురు చెప్పుకోతగ్గవాళ్ళు! వాళ్ళే సుబ్బారావ్, చంద్రశేఖరం, రాజేంద్రప్రసాద్ అలాగంటే (మిగతావాళ్ళు తీసిపోయిన వాళ్ళని కాదు.) వీళ్ళు ఒకడ్ని మించిన వాడొకడు.

బ్రహ్మాండమైన చాణుక్యుడి ఎత్తులు వీళ్ళవి!

చదరంగపుఆట వీళ్ళ చేష్టలు!

ఎవడె గా 'టాకిల్' చెయ్యాలో అలా టాకిల్ చేశారు అమ్మాయిల్ని

అందుకే అమ్మాయిల పరిస్థితి 'డై లమా' అయిపోయింది!

అందులోనూ 'మాలతి' పని మరింత ఇరకాటంలో పడింది! పాపం కాలేజీ బ్యూటీ అనిపించుకుందేమో కష్టాలు తప్ప లేదు. ఆమె పరిస్థితి తల్చుకుంటే యుద్ధం లో సహాయం చెయ్యమని కృష్ణుణ్ని ప్రార్థించడానికి వచ్చిన అర్జునుడు, దుర్యోధనుడూ గ్యారంటీగా జ్ఞాపకం వస్తారు!

అవునుమరి ముగ్గురూ ఒకడ్నిమించిన వాడొకడుకదా!

.. .. . ...

ఎలక్షన్లై యిపోయాయి!

ఏడెనిమిది నెలలుగా ఎదురుచూసిన ఎలక్షన్లు ఇట్టే వచ్చి వెళ్ళిపోయాయి.

"మిస్ మాలతీ! కంగ్రాట్యులేషన్స్ కెంగ్రాట్యులేషన్స్ మిస్ మాలతీ!" వారం పదిరోజులు ఎవడినోటివెంట విన్నా ఇవే మాటలు!

మైక్‌లో ఓసారి చదివారు, నోటీసు బోర్డు మీదా పెట్టారు!

అంతే!

కాని అందరి బుఱ్ఱలో నిల్చుంచి పోయిందా 'పానెల్!'

ప్రెసిడెంట్... మాలతి

సెక్రటరీ. రాధ, జాయింట్ సెక్రటరీ: జయ!

గేమ్స్ సెక్రటరీ: రంగవల్లి,జాయింట్స్: స్వర్ణమాల, ప్రమీల!

డ్రమెటిక్ ప్రెసిడెంట్ సీతామహాలక్ష్మి సెక్రటరీ సుచరిత!

జాయింట్ మానస!

లేడీ రిప్రెజెంటేటివ్ సుబ్బలక్ష్మి'

మా పది హేమాహేమీల మొహాలూ వ్రేలాడిపోయాయి'

అందులోనూ సుబ్బారావు, చంద్రశేఖరం, రాజేంద్రప్రసాదు వీళ్ళ పరిస్థితి ఆ దేవుడే చూడాలి!

"ఇదంతా నీవల్లే!"

"ఛ' నీవల్లే!"

నోర్మూయ్! నీ వల్లే!

అని వాళ్ళల్లో వాళ్ళు తిట్టుకోడానికి కారణం. వాళ్ళ ముగ్గురూ కలిసి విడివిడిగా కూడా మాలతిని కాన్ గ్యాదరింగ్‌లో ఎడ్రస్ చెయ్యమనడం, అందుకొప్పుకున్న ఆమె జనాన్ని చూసి ముసిముసి నవ్వులు నవ్వుతూ "ఈ కోలాహలం చూస్తూంటే, ఈ సరదా సందడీ చూస్తూంటే నేనూ పోటీ చెయ్యాలనేంత ఉత్సాహం వస్తోంది" అని హాస్యంగా అనడం అది టకీమని 'సుజాత' అందుకుని. 'యస్ దిస్ ఈజ్ ఎ వెరీ హపీ న్యూస్! మాలతి మన కాలేజీ ప్రెసిడెంట్‌గా నిల్చుంటోంది! ఐ యామ్ ప్రపోజింగ్" అంటూ ఎనౌన్స్ చెయ్యడం, గీత "ఐ

సెకండ్" అని సమర్థించడం నలు గురూ కరతాళాలూ, హర్షధ్వనాలూ .. ఒరిజినల్‌గా 'కాలేజీ బ్యూటీ' అయిన మాలతి క్రొత్త కళ్ళజోడు పెట్టుకుని లేతెస్టు శారీ కట్టుకొని అచ్చం ఫలానా హిందీసినిమాలో హీరోయినిలా తళుక్కు మనడం దాంతో రపా రపా ఓట్లన్నీ ఆమెకే పడిపోవటం—

''అ . ! మహా గెల్చిఏడ్చినప్పుడు కదా!'' అని ఎవడికి వాడు కాన్ఫిడెంటైన మా 'డిఫీటెడ్ ప్రెసిడెంట్ల'గాళ్ళ ఓట్లు కూడా ఆమెకే పడిపోవటం.... ఉన్నట్టుండి ఆమె ప్రెసిడెంటూ, అరక్షణంలో ఫారమ్ ఆమె 'పానెల్' మిగతా స్థానాల్ని ఆక్ర మించుకోవడం

ఇదీ కారణం. పార్ట్నూ !

అయితే దీని క్కారణం "నువ్వే! నువ్వే!" అంటూ మా 'ఢిఫీటెడ్ మూక' దెబ్బలాడుకోవడంలోనే గడచిపోయింది మాలతీ నామ సంవత్సరం !

---

# పనికిరాని పరిజ్ఞానం

సేకరణ: ఎమ్. రామారావ్, బరంపురం-2

1. గేతింగ్ అనే వ్యక్తి కనిపెట్టిన సాధనం పేరు మెషిన్‌గన్.
2. తుపాకీమందును మొట్టమొదట 'రోగర్ బైకన్' అనే వ్యక్తి తయారు చేసాడు.
3. బైకల్ అనే సరస్సు సరస్సుల్లో కెల్లా అతి లోతైనది, దీని లోతు 2,300 అడుగులు.
4. పశ్చిమ జర్మనీలో చెలామణి అవుతున్న కరెన్సీ పేరు 'మార్క్'.
5. 20,702 అడుగుల ఎత్తుగల అతి పెద్ద అగ్నిపర్వతము దక్షిణ అమెరికాలో ఉంది (ట).
6. అన్ని మ్యూజియంలలో కెల్లా 'బ్రిటీష్ మ్యూజియం' పెద్దది. ఇది లండన్‌లో స్థాపించబడింది.
7. క్రీ॥ శ॥ 1500 వ సంవత్సరములో "పెడ్రో అల్వేర్స్ కేబ్రల్' అనే పోర్చుగ్రీసు దేశస్థుడు 'బ్రెజిల్' ని కనుగొన్నాడు.
8. నాచే పై విషయాలన్నీ 'వ్రాయించిన పౌంటన్ పెన్‌ని కనిపెట్టిన వ్యక్తి పేరు 'వాటర్ మేన్'.

---